క్యాంప్ కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మహర్షి ఆశయాలను కొనసాగిస్తాం

రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప

గద్వాల, అక్టోబర్ 28 : వాల్మీకి మహర్షి ఆశయాలను కొనసాగిస్తామని రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప అన్నారు. వాల్మీకి జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ్‌కుమార్, పీఏసీసీఎస్ చైర్మన్లు తిమ్మారెడ్డి, వెంకటేశ్, ఎమ్మెల్యే తనయుడు సాయిసాకేత్‌రెడ్డి, నాయకులు రామకృష్ణారెడ్డి, కృష్ణకుమార్‌రెడ్డి, బజారి, ఆంజనేయులు, కురుమన్న, రాజప్ప, ప్రకాశ్‌రెడ్డి, రమేశ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గద్వాల మండలంలో..

గద్వాల రూరల్, అక్టోబర్ 28 : మండలంలోని పూడూరు, బీరెల్లి, లత్తిపురం, చెనుగోనిపల్లి గ్రామాల్లో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. జమ్మిచేడులో వాల్మీకి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జములమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సతీశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్‌లో..

మల్దకల్, అక్టోబర్ 28 : మండల కేంద్రంలో వాల్మీకి చిత్రపటానికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. బిజ్వారంలో ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సత్యారెడ్డి, శేషంపల్లిలో సింగిల్‌విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ రాజారెడ్డి, వైస్ ఎంపీపీ వీరన్న, సర్పంచులు వెంకటేశ్వర్‌రెడ్డి, చిన్న రాముడు, యాకోబు, నాయకులు, వాల్మీకులు పాల్గొన్నారు.

అనుకుంటే అందరికీ సాధ్యమే

ధరూర్, అక్టోబర్ 28 : మండలంలోని ర్యాలంపాడులో వాల్మీకి చిత్రపటానికి వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనసులో అనుకొని చేస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం, కృష్ణమోహనన్నకు వాల్మీకీ బోయలు అండగా ఉండాలని కోరారు. అనంతరం సందె రాళ్ల పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్రెమ్మ, ఉపసర్పంచ్ వెంకట్రామిరెడ్డి, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, నాయకులు, వాల్మీకి బోయలు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కేటీదొడ్డి మండలంలో..

కేటీదొడ్డి, అక్టోబర్ 28 : మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. నందిన్నెలో నిర్వహించిన కార్యక్రమంలో గట్టు తిమ్మప్ప ఆధ్వర్యంలో వాల్మీకి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

గద్వాల గడ్డ.. కృష్ణన్న అడ్డా

బీఆర్ఎస్‌తోనే సంక్షేమం సాధ్యం : ఎమ్మెల్యే బండ్ల సతీమణి జ్యోతి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

కేటీదొడ్డి, అక్టోబర్ 28 : ''గద్వాల గడ్డ.. కృష్ణమోహన్‌రెడ్డి అడ్డా.. స్థానికేతరులు ఎంత ప్రయత్నించినా జరిగేది ఇదే.. అందుకు నిదర్శనం మీరే'' అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి జ్యోతి పేర్కొన్నారు. మండలంలోని మల్లాపురం, మల్లాపురంతండా, సిద్దోనిపల్లి గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మనకు దొరికిన అదృష్టమని, ఆయన పాలన జనరంజకంగా ఉన్నదన్నారు. పాలన గాలికొదిలేసి డబ్బులు దాచుకునే నాయకులు మనకొద్దని, ప్రజల సొమ్మును ప్రజలకు అందించే నాయకులే కావాలన్నారు. సంక్షేమ పథకం అందని ఇల్లు, ఊరు లేదనే విషయం అందరికీ తెలుసునన్నారు. ప్రజలను మభ్య పెట్టడానికి కొత్త నాయకులు వస్తున్నారని, వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని సూచించారు. అంతకుముందు వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొని ఆమె మాట్లాడారు. వాల్మీకి లేకపోతే మానవ మనుగడ వేరేలా ఉండేదని, ఆయన రాసిన రామాయణంతో ఎంతోమంది స్ఫూర్తి పొందారని అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నా.. కేంద్రం పట్టించుకోవట్లేదన్నారు. కార్యక్రమంలో ధరూర్, కేటీదొడ్డి జెడ్పీటీసీలు పద్మావెంకటేశ్వర్‌రెడ్డి, రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణనాయుడు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉరుకుందు, వాల్మీకుల మండల అధ్యక్షుడు గోవిందు, బీఆర్ఎస్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, రామేశ్వరమ్మ, అంబిక, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా వ్యవహరించాలి

డీఆర్డీవో ఉమాదేవి

ధరూరు, అక్టోబర్ 28 : పల్లెలో ప్రతి పనిని సక్రమంగా నిర్వర్తిస్తూ పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరించాలని డీఆర్డీవో ఉమాదేవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించారు. నర్సరీల నిర్వహణ, పల్లె ప్రకృతివనాలు, రోడ్లపై హరితహారం చెట్లు, పారిశుధ్యం వంటి పనులపై పలు సూచనలు చేసి ప్రగతిపై ఆరా తీశారు. కూలీల పనుల్లో ప్రగతి, మస్టర్ నిర్వహణ, బిల్లుల పేమెంట్, వేతనాల చెల్లింపులు తదితర వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నర్సరీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. హరితహారం మొక్కలకు నీళ్లు పట్టాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో అబ్దుల్ జబ్బార్, ఎంపీవో కృష్ణమోహన్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

'జూరాల'కు స్వల్ప ఇన్‌ఫ్లో

ధరూరు, అక్టోబర్ 28 : జూరాల ప్రాజెక్ట్‌కు స్వల్ప వరద కొనసాగుతున్నది. ఇన్‌ఫ్లో 2,100 క్యూసెక్కులు ఉండగా అవుట్‌ఫ్లో 2,622క్యూసెక్కులుగా నమోదైంది. 6.554 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 2.847 టీఎంసీలు నిల్వ ఉన్నది. భీమా లిఫ్ట్-2కు 750 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 920 క్యూసెక్కులు, కుడి కాల్వకు 731 క్యూసెక్కులు, రాజోళి బండ డైవర్షన్ స్కీం కాల్వకు 300 క్యూసెక్కులు, సమాంతర కాల్వకు 850 క్యూసెక్కులు విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.

నేడు రాయపురంలో సాకేత్‌రెడ్డి యాత్ర

గట్టు, అక్టోబర్ 28 : 'ఇంటింటికీ కృష్ణన్న యాత్ర' పేరుతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తనయుడు సాకేత్‌రెడ్డి మండలంలో ఆదివారం పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. రాయాపురం, తారాపురం, జోగన్‌గట్టులో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విధిగా హాజరుకావాలని కోరారు.

ఆధునిక టాయిలెట్ ప్రారంభం

దాతలను సన్మానించిన టీచర్లు

కేటీదొడ్డి, అక్టోబర్ 28 : మండలంలోని నందిన్నె జెడ్పీ హైస్కూల్‌లో ఎల్ఐసీ హెచ్‌సీఎల్ ఇంప్లిమెంటెడ్ ఏజెన్సీ కో-ఆర్డినేటర్స్ ఆర్థిక సహకారంతో ఆధునిక మూత్రశాలను నిర్మించి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రెడ్యానాయక్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తోడ్పడిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మురళీధర్, ప్రాణేశ్వర్‌రెడ్డి, బాలు, ఎస్ఎంసీ చైర్మన్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

దాతలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కల్యాణం కమనీయం

మల్దకల్, అక్టోబర్ 28 : మండలకేంద్రంలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని కల్యాణ మండపంలో బుధవారం భూలక్ష్మి, శ్రీదేవీ సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణం కమనీయంగా జరిగింది. పౌర్ణమి సందర్భంగా అర్చకులు కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులకు మండల కేంద్రానికి చెందిన బెల్ల తిరుమలేశ్ అన్నదానం చేశారు. చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం రథోత్సవాన్ని నిర్వహించారు.

మల్దకల్ ఆలయంలో కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

కార్యక్రమంలో పూజారులు, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి: డీఈవో

మల్దకల్, అక్టోబర్ 28 : మండలంలోని పాల్వాయి జెడ్పీ హైస్కూల్‌ను డీఈవో సిరాజుద్దీన్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అల్పాహారాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మధ్యాహ్న భోజనంతోపాటు ఉదయం అల్పాహారాన్ని అందిస్తున్నదన్నారు. ఉపాధ్యాయులు చేప్పే పాఠాలను శ్రద్ధగా వినాలన్నారు. భోజనం, అల్పాహారాన్ని నాణ్యవంతంగా అందజేయాలని వంట ఏజెన్సీకి సూచించారు. ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నతంగా రాణించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌వో అంపయ్య, ఎస్ఎంసీ చైర్మన్ హాజీ బాషా, జీహెచ్ఎం నరసింహస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు వెంటనే పరిష్కరించాలి

గద్వాల టౌన్, అక్టోబర్ 28 : విద్యార్థుల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని డీఈవో సిరాజుద్దీన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సమస్యల పరిష్కారంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుడైస్ పోర్టల్‌లో విద్యార్థులను నమోదు చేయాలన్నారు. 11, 12వ తరగతుల్లో మధ్యలో మానేసిన విద్యార్థులను తిరిగి ప్రవేశపెట్టేలా చూడాలన్నారు. విద్యార్థుల వివరాలను నవీకరణ మండలస్థాయిలో సరిచూసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా సమన్వయ అధికారులు రాజు, హంపయ్య, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ధరూర్ విద్యార్థులు

ధరూరు, అక్టోబర్ 28 : రాష్ట్రస్థాయి యోగా పోటీలకు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పీఈడీ శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 27న మహబుబ్‌నగర్‌లోని స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన 67వ ఎస్‌జీఎఫ్ అండర్- 17 విభాగంలో వెంకటేశ్, నవీన్, మల్లికార్జున్, అండర్-14 విభాగంలో చిన్నా ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను జీహెచ్ఎం ప్రతాపరెడ్డి, ఇన్‌చార్జి హెచ్ఎం రాఘవేంద్ర అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

PLOT FOR SALE

★ కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

KIDNY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

WANTED

★ ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424-All

డాక్యుమెంట్ పోయినది

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నేను అనగా కాట్రావత్ పీర్యా తండ్రి దర్యు, నివాసం: ఇం.నెం.2-69, హనుమన్ తాండ గ్రా॥, తిమ్మాజిపేట్ మం॥, నాగర్‌కర్నూల్ జిల్లా, నా యొక్క పాలం రిజిస్టర్ ఒరిజినల్ డాక్యుమెంట్ నెం.2018/1990 తిమ్మాజిపేట నుండి జడ్చర్లకు 26-10-2023 నాడు బైక్ ప్రయాణంలో పోయినది. ఎవరికైనా నా డాక్యుమెంట్ దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయగలరు.
CELL NO: 9441651643

BUSINESS OFFER

★ ప్రముఖ కంపెనీలో.. ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్‌గా నెలకు మీ పెట్టుబడిపై 10% డివిడెండ్, ప్రతిరోజు ఆదాయం, 24/7 any time బ్యాంక్ ద్వారా విత్ డ్రా. Free ట్రైనింగ్: 9392870811.
NT-318050-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిముములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794